ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం

# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

## అడల్ట్ డే

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

### మాఫీ లభ్యత

కంప్రెహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ

డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ

### NFOCUS సర్వీస్ కోడ్‌లు

**అడల్ట్ డే - ఏజెన్సీ** 6221

### సర్వీస్ నిర్వచనం

అడల్ట్ డే అనేది, పాల్గొనేవారికి సురక్షితమైన, పర్యవేక్షించబడే నివాసం కాని సెట్టింగ్‌లో అందించే రోజూవారీ కార్యాచరణలను అందించే సర్వీస్. అడల్ట్ డే కమ్యూనిటీ జోక్యం కోసం తక్కువ అవకాశాలను అందిస్తుంది మరియు ఇందులో పాల్గొనేవారి ఆరోగ్య సమస్యలతో అడ్డంకులు మరియు గణనీయమైన పరిమితుల కారణంగా ఉపాధి లేదా వాలెంటీర్ కార్యకలాపాలు చేర్చబడవు.

### ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. అడల్ట్ డేలో ఇవి ఉంటాయి:

1. పాల్గొనేవారికి అర్థవంతంగా ఉండే సామాజిక మరియు వినోద కార్యకలాపాలు;
2. పాల్గొనేవారి అవసరాలను తీర్చడానికి మరియు అందించే కార్యకలాపాలలో వారిని నిమగ్నం చేయడానికి సిబ్బంది వారితో ఉంటారు;
3. పాల్గొనేవారి పరిమితులు మరియు ప్రాధాన్యతల ఆధారంగా సాధ్యమైనంత ఎక్కువగా కమ్యూనిటీ జోక్యం; మరియు
4. రోజువారి జీవనం, ఆరోగ్య నిర్వహణ, మరియు పర్యవేక్షణ కార్యకలాపాలలో మద్దతు అందిస్తుంది.

C. అడల్ట్ డే హాబిలిటేటివ్ సర్వీస్ కాదు.

D. అడల్ట్ డేలో ఈ క్రిందివి ఉంటాయి అయితే వీటికి మాత్రమే పరిమితం కాదు:

1. సమూహ వ్యాయామం, బుక్ క్లబ్, లేదా సమూహ చర్చలు; లేదా
2. బయట తినడం, షాపింగ్, లేదా ఇతర కమ్యూనిటీ కార్యకలాపాలు.

E. అడల్ట్ డేలో ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. అడల్ట్ డే 21 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పాల్గొనేవారికి మాత్రమే లభిస్తుంది.
2. అడల్ట్ డే రెసిడెన్షియల్ సెట్టింగ్‌లో అందించబడదు.

3. పాల్గొనేవారు వివిధ మాఫీ సర్వీసులను అందుకునే డే సైట్ వంటి, ఇతర మాఫీ సర్వీసులు అందించే ఒకే గదిలో అడల్ట్ డేను అందించలేరు.
4. ఒకే సమయంలో వేరే మాఫీ సర్వీసును అందిస్తున్న ఉద్యోగి అడల్ట్ డేను అందించలేరు.
5. పాల్గొనేవారు పని లేదా వాలెంటీర్ రకం కార్యకలాపాలలో నిమగ్నం కాకూడదు.
6. పాల్గొనేవారు అడల్ట్ డేను ఇతర రోజువారి సర్వీసులతో కలిపి పొందవచ్చు, అయితే అన్నీ కలిపి మొత్తం వారానికి 35 గంటలను మించరాదు. సోమవారం ఉదయం 12:00 నుండి ఆదివారం రాత్రి 11:59 వరకు ఒక వారంగా నిర్వచించబడుతుంది. ఇతర డే సర్వీసులు:

   a. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   b. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్;
   c. డే సపోర్ట్లు;
   d. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   e. ప్రీవొకేషనల్;
   f. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్;
   g. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఇండివిడ్యుయల్;
   h. సపోర్టెడ్ ఎంప్లాయ్‌మెంట్ - ఫాలో-ఎలాంగ్; మరియు
   i. వొకేషనల్ రీహాబిలిటేషన్ జాబ్ సీకింగ్ మరియు జాబ్ కోచింగ్.

8. అడల్ట్ డేను మెడిక్‌ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులతో ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ కాకూడదు.

F. పాల్గొనేవారు క్రిటికల్ కేర్ కోసం ఆసుపత్రిలో చేరినప్పుడు అడల్ట్ డేను ఆసుపత్రిలో అందించవచ్చు.

1. పాల్గొనేవారు ఆసుపత్రిలో ఉన్నప్పుడు వారి అవసరాలను తీర్చడానికి మరియు వారు తిరిగి ఇంటికి సజావుగా వెళ్ళడంలో సహాయపడటానికి మద్దతులు రూపొందించబడతాయి.
2. పాల్గొనేవారు తమ ప్రస్తుత స్వతంత్రత స్థాయిని నిర్వహించడంలో సహాయపడే బోధన నైపుణ్యాలు, అవసరమైన విధంగా ప్రవర్తన మద్ధతును అందించడం, మరియు పాల్గొనేవారు ఆసుపత్రిలో ఉన్నప్పుడూ వారి చికిత్స మరియు రికవరీలో సహాయపడే రోజువారి జీవన కార్యకలాపాలలో మద్దతును అందించడం వంటివి అడల్ట్ డేలో ఉంటాయి.
3. మద్ధతులలో ఆసుపత్రి సిబ్బంది నిర్వహించే ఆరోగ్య నిర్వహణ కార్యకలాపాలు, చికిత్సలు, ప్రక్రియలు, ఔషధాలు అందించడం లేదా పద్ధతులు వంటివి ఉండవు.
4. ఈ సర్వీసును ఆసుపత్రిలో అందించినప్పుడు మరియు పాల్గొనేవారు ఆసుపత్రి నుండి బయటకు వచ్చిన్నపుడు ఈ వ్యక్తి-కేంద్రీకృత సర్వీస్ ప్రణాళిక నవీకరించబడుతుంది.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్‌ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్‌ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. అడల్ట్ డేను DD ఏజెన్సీ ప్రొవైడర్ ద్వారా అందించవచ్చు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

   a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
   b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
   c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
   d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
   e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
   f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

C. అడల్ట్ డే స్వీయ-నిర్దేశం కాదు.
D. పాల్గొనేవారి సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాకుండా, ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే ఒక పాల్గొనేవారి బంధువు అడల్ట్ డేను అందించవచ్చు. ఈ సర్వీస్ కేవలం ఏజెన్సీ ప్రొవైడర్ నుండి మాత్రమే అందించబడుతుంది కాబట్టి, బంధువు తప్పనిసరిగా ఏజెన్సీ ప్రొవైడర్ ఉద్యోగి అయ్యి ఉండాలి.

## రేట్లు

A. అడల్ట్ డేను పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.
B. అడల్ట్ డే గంటల ప్రకారంగా రీయింబర్స్ చేయబడుతుంది.
C. రవాణా ఖర్చు:

   1. అడల్ట్ డే అందుకునే సమయంలో రేటులో ఇవి చేర్చబడతాయి;
   2. అడల్ట్ డే ప్రారంభమయ్యే చోటుకు వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు; మరియు
   3. అడల్ట్ డే ముగిసే చోట నుండి తిరిగి వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు.

D. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

   1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
   2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.